శోభాయమానంగా హనుమాన్ జయంతి

ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జిఎంఆర్

పటాన్‌చెరు, ఏప్రిల్ 2,ప్రభాతవార్త : పట్టణంలో హనుమాన్ జయంతి వేడుకలు శోభాయమానంగా జరుగుతున్నాయి. గురువారం హనుమాన్ జయంతిని పురస్కరించుకొని పటాన్ చెరు డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్, మహాదేవుని ఆలయం, చైతన్య నగర్, నర్ర బస్తి, శాంతినగర్, జెపి కాలనీ పంచముఖి హనుమాన్ దేవాలయాలలో నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకలలో ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందువులందరూ సనాతన ధర్మాన్ని ఆచరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.. భారతీయ పురాణాలలో అపారమైన భక్తి, శక్తి, ధైర్యానికి ప్రతీకగా నిలిచిన హనుమంతుని జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయంగా నిలుస్తుందని అన్నారు. నేటితరం యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. అనంతరం పంచముఖి హనుమాన్ దేవాలయం వద్ద వీర హనుమాన్ శోభాయాత్రను జెండా ఊపి ప్రారంభించారు.

విద్యార్థులు చదువుతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి : సిద్దిపేట సీపీ

చిన్నకోడూరు, ఏప్రిల్ 2,ప్రభాతవార్త: విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సిద్దిపేట పోలీసు కమిషనర్ సాధన రష్మీ పెరుమాళ్ సూచించారు. మండల పరిధిలోని పెద్దకోడూరు మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం నిర్వహించిన వార్షికోత్సవ సభలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరినప్పుడే తల్లిదండ్రులకు, గురువులకు నిజమైన గౌరవం దక్కుతుందన్నారు. సమాజంలోని చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ మంచి మార్గంలో నడవాలని సూచించారు. ప్రయాణాల్లో ఎవరైనా వేధింపులకు గురి చేస్తే వెంటనే 100కు సమాచారం అందించాలన్నారు. ప్రతి మహిళ ఆత్మవిశ్వాసాన్ని ఆయుధంగా మలచుకొని ముందుకు సాగాలని ఆకాంక్షించారు. లక్ష్యాన్ని చేరుకోవాలంటే ఫోన్,ఫేస్‌బుక్,ఇన్స్టాగ్రామ్ లాంటి వాటికి దూరంగా ఉంటే భవితకు బంగారు బాటలు వేసుకోవచ్చన్నారు. అనంతరం క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ స్నేహలత, రూరల్ సీఐ శ్రీను,ఎస్ఐ చంద్రమోహన్, కళాశాల ఇన్‌చార్జి ఎల్లారెడ్డి,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

508 గ్రామ పంచాయతీల్లో, ఐదు మున్సిపాలిటీలలో

గ్రామ, వార్డు సభలు

సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి

కొండపాక, ఏప్రిల్ 2, ప్రభాతవార్త : ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం 508 గ్రామపంచాయతీల్లో, ఐదు మున్సి పాలిటీలలో గ్రామ, వార్డు సభలు నిర్వహించడం జరుగుతుందని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి అన్నారు. గురువారం కొండపాక మండల పరిధిలోని దుద్దెడ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మిద్దె శివకుమార్ అధ్వర్యంలో నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ పేద ప్రజల అభివృద్ధి కోసం గ్రామాల్లో, పట్టణాల్లో మౌళిక వసతులు కల్పించడమే కాకుండా మహాలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, ఫించన్లు, మహిళ స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు, రైతు బరోసా, రైతు బీమా తదితర ప్రాధన్యత కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుం దన్నారు. ఎదిగే వయస్సులోని విద్యార్థులకు పౌషికహారం అందిచాలనే ఉద్దేశంతో ప్రభుత్వం జూన్ నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులకు సైతం మధ్యాహ్న భోజనం పథకం, ఫ్రీ ప్రైమరీ స్కూల్ నుండి ఇంటర్మీడియట్ విద్యార్థుల వరకు ఉదయం అల్పాహార పథకం అమలు చేయడం జరుగు తుందని తెలిపారు. ఇంటర్మీడియట్ చదివే దివ్యాంగులకు విద్యార్థులకు వాహన సౌకర్యం కల్పించబడుతుందని వివరించారు. కుటుంబ జీవిత భీమా పథకం అమలు చేయడం జరుగుతుందన్నారు. అంతకు ముందు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సిఎం రేవంత్‌రెడ్డి పంపిణ సందేశాన్ని చదివి గ్రామస్తు లకు వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాల వివరాలను వివరిస్తు, దుద్దెడ పంచాయతీ పరిధిలో జరిగిన అభివృద్ధి పనులను, సంక్షేమ కార్యక్రమాలను లబ్దిదారుల వారిగా వివరించారు. గ్రామ ప్రజలు అరోగ్యంగా జీవించాలంటే సేంద్రియ వ్యవసాయానికి రైతులు ముందుకు రావాలని, పంట మార్పిడి విధానం పాటించాలని, గ్రామంలో కోతుల బెడదను నివారించాలని, అర్హత ఉన్న పేద వారికి ప్రభుత్వ పథకాలు అందేటా చూడా లని గ్రామాభివృద్ధికి చేయూత నివ్వాలని గ్రామ పంచాయతీలో తీర్మాణం చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు. వివిధ శాఖాల అధికారులు, త్రి టౌన్ సిఐ లక్ష్మిబాబు, మాజీ సర్పంచులు పెద్దంకుల శ్రీనివాస్, అరెపల్లి మహదేవ్, కార్యదర్శి చక్రపాణి, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను

సద్వినియోగం చేసుకోవాలి : మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని...దళారులకు అమ్ముకొని నష్టపొవద్దని మాజీ మంత్రి,ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు సూచించారు.గురువారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం లేదని రైతులు దళారులకు అమ్ము కొని నష్టపోతున్నారని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతుల పక్షాన అసెంబ్లీలో కొట్లాడితే వెంటనే ప్రభుత్వం దిగొచ్చి కొనుగోలు కేంద్రా లను ఏర్పాటు చేసిందన్నారు. ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర కంటె తక్కువ ధరకు ప్రైవేటుకు అమ్ముకొని రైతులునష్టపోవద్దన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

వైద్యఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా

జోగిపేట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: ప్రజా సంక్షే మమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని వైద్యఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సిం హా అన్నారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా గురువారం మండల పరిధిలోని అల్మాయిపేట గ్రామంలో నిర్వహించిన గ్రామసభ లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులకు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మహిళలకు గ్రామాల్లో 30 రకాల వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నా మని, వాటిని సద్వినియోగంచేసుకోవాలని సూచిం చారు. మహిళలకు వడ్డీలేని రుణాలు, రైతాంగానికి రైతుభరోసా, రైతుబీమా, ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం, విద్యుత్ వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామం విషయానికి వస్తే గ్రామంలోని 513 సర్వే నెంబరులో కొత్త కాలనీ ఏర్పాటుచేస్తే, అందులో అవసరమైన మౌలిక సదుపాయలు కల్పిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. గ్రామం నుంచి కొన్యాలకు బిటి రోడ్డు, గ్రామంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ. సిసి రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తానని స్పష్టం చేశారు. హైవేవద్ద ప్లై ఓవర్ నిర్మాణానికి ఆరు నెలల క్రితమే అధికారుల దృష్టికి తీసుకెళ్లా మని చెప్పారు. గ్రామంలో మంజూరైన వాటిలో మరో ముగ్గురు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారం భించ లేదని, వారు వెంటనే నిర్మాణాలు ప్రారం భించాలని, వారికి అవసరమైన ఆర్థిక సహాయం అందిస్తామని తులిసారు. గ్రామంలో 40 ఎకరాల అసైన్డ్ భూమి తప్పుగా రిజిస్ట్రేషన్ అయిన విష యం ఆర్డీవోకు ఆదేశాలు జారీచేసి, అసలు లబ్ది దారులకు అందించాలని సూచించారు. జిల్లా కలె క్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ వచ్చే రెండు మాసాల్లో పది శాఖల ద్వారా చేపట్టే కార్యక్రమాల్లో ప్రజలు చురుకుగా పాల్గొనాలని కోరారు. ఇందిరా మహిళా శక్తి పథకంతో మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని తెలిపారు.అనంతరం ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారు గృహ నిర్మాణానికి మంత్రి, కలెక్టర్ కలిసి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అంతకు ముందు వివిధశాఖ అధికారులు గ్రామాల్లో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల లబ్దిదా రుల వివరాలను గ్రామసభలో చదివి వినిపించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాండు, సర్పంచ్ బేగరి దుర్గప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి దామోదర్ రాజనర్సింహా

మాట్లాడుతున్న నగేష్

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

-చిల్వర్ గ్రామ సభలో అదనపు కలెక్టర్ నగేష్

అల్లాదుర్గం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ నగేష్ సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం మండల పరిధిలోని చిల్వర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక గ్రామ సభకు అదనపు కలెక్టర్ నగేష్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం పాదర్శకమైన విధానం అమలు చేస్తోందని గుర్తు చేశారు. సంక్షేమ పథకాలు అందించేందుకు గ్రామ సభలో అర్హులను లబ్దిదారులుగా ఎంపిక చేస్తారన్నారు. గ్రామంలో ప్రభుత్వ పథకాలను అందుకున్న లబ్దిదారుల వివరాలను పంచాయితీ కార్యదర్శి ఆర్ లింగప్ప సభలో వినిపించారు. సర్పంచ్ ముక్కెర శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అధికారుల సహాయంతో అర్హులకు అందేలా చొరవ తీసుకుంటున్నామన్నారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా పాలన సాగిస్తామన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ చాకలి లక్ష్మి, వార్డుసభ్యులు, ప్రత్యేక అధికారి ఏ వైష్ణవి, మండల వైద్యాధి కారి సారిక, పంచాయితీ కార్యదర్శి లింగప్ప, ఆయా శాఖల అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు,గ్రామస్థులు, నాయకులు పాల్గొన్నారు.

మూడు నెలల సన్న బియ్యం పంపిణీ : డిఎస్ఓ

సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు లబ్దిదారులకు మూడు నెలల సన్న బియ్యం ఒకేసారి రేషన్‌షాపుల ద్వారా అందజేయడం జరుగుతుందని జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి జి.తనూజ గురువారం తెలిపారు. వేసవి కాలం దృష్ట్యా ప్రభుత్వం ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఒకేసారి మూడు నెలల సన్న బియ్యం రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేస్తుందన్నారు. ఏప్రిల్,మే,జూన్ నెలలకు సంబంధించిన మూడు నెలల సన్న బియ్యం లబ్దిదారులు రేషన్ దుకాణాలలో తీసుకోవాలన్నారు. మూడు నెలల సన్న బియ్యం రేషన్ దుకాణాలలో తీసుకునే సమయంలో మూడు సార్లు బయోమెట్రిక్ ధృవీకరణ చేయాలన్నారు. రేషన్ కార్డులో పేరు ఉన్న ప్రతి వ్యక్తికి 6 కిలలో చొప్పున సన్న బియ్యం అందజేయడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

బంగారం, వెండి, నగదు చోరీ

సిసి పుటేజ్‌లో అనుమానిత మహిళ

కంగ్టి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: ఆంజనేయస్వామి ఆలయం వీధిలో ఒక వ్యక్తి ఇంట్లో బుధవారం చోరీ చోటుచేసుకుంది. సిఐ వెంకటిరెడ్డి, ఎస్ఐ దుర్గారెడ్డిల కథనం ప్రకారం... కంగ్టి మండలం జంబ్గి(కె) గ్రామంలోని యేం పల్లి హనుమాన్ ఆలయం వీధిలో పిట్లం గ్రామానికి చెందిన ఆయుర్వేద వైద్యులు శ్రీవాసం సంతోష్(45) నివాసం ఉంటున్నాడు. మార్చి 15న ఆలయంలో జరిగిన ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొనేందుకు సంతోష్ కుటుంబ సభ్యులు పిట్లం నుంచి యెంపల్లికి తమ వెంట తెచ్చుకున్న 2 తులాల బరువు గల ఒక హారం, 2 తులాల బరువు ఉన్న పెళ్లి గొలుసు, 1 తులం చెవిపోగులు, 5గ్రాముల బరువుగల 6 చేతిఉంగరాలు, 1 గ్రాము చిన్న ఉంగరం, 2.5 గ్రాముల చెవిపోగులు, 1 లక్ష 20 వేల నగదును రాత్రికి అల్మారాలో భద్రపర్చుకున్నారు. ఆంజనేయస్వామి ఆలయం లో జరిగిన సప్తహోకార్యక్రమాలను ముగించుకుని ఏప్రిల్ 1న సంతోష్ కుటుంబ సభ్యులు పిట్లంకు వెళ్లిపోయారు. అదే రోజు 12 గంటలకు ఇంటి తలుపులు తెరుచుకుని ఉన్నాయని గ్రామానికి చెందిన పెండ్యాపు రాములు సంతోష్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించగా రాత్రి 8 గంటలకు ఇంటికి చేరుకుని చూడగా తాళం పగలగొట్టి అల్మారాలోని 8.35 తులాల బంగారం ఆభర ణాలు, నగదు కానరాకపోవడంతో పోలీసలకు ఫిర్యాదు చేశారు. ఇంట్లోకి అనుమానిత మహిళ వెళ్లినట్లు సిసి పుటేజీలో రికార్డు అయినట్లు, దాని ఆధారంగా నిందితురాలని పట్టుకుని కేసును చేధిస్తామని, సిసి పుటేజిలో రికార్డుఅయిన మహిళను గుర్తిస్తే 8712656760/8712656734 లకు సమాచారం అందిచాలని సిఐ,ఎస్ఐలు వివరించారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

పుల్కల్, ఏప్రిల్ 2 (ప్రభాతవార్త): పుల్కల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బస్వాపూర్‌లో వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై విశ్వజన్ తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన ఎర్రగొల్ల పండరి (51) బుధవారం బయటకు వెళ్లి రాత్రి 10.30కి ఇంటికివచ్చి పడుకున్నాడు. గురువారం ఉదయం 6.30 ప్రాంతంలో ఇంట్లో నుంచి బయటకు వెళ్లాడు. గ్రామ సమీపంలోని నర్సరీ వద్దగల వేప చెట్టుకు నైలాన్ తాడుతో పండరి ఉరేసుకున్నట్లు గ్రామానికి చెందిన గంగగౌడ్ తెలిపాడని మృతుడి భార్య బాలమణి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారన్నారు. భర్త చావుకు పండరి అన్న కిషన్,భార్య రాజమ్మ, కుమారులు లక్ష్మ ణ్, నరేందర్, రమేష్ కారణమన్నారు. ఇంటి పంపకాల విషయంలో వారు తన భర్తతో గొడవ పడే వారని, ప్రాణ భయంతోనే ఆత్మ హత్యకు పాల్పడ్డాడని,తన భర్త చావుకు కారకులైన శిక్షించాలని ఆమె ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మనవరాలు మృతి..తాతకు తీవ్ర గాయాలు

చేర్యాల, ఏప్రిల్ 2, ప్రభాతవార్త : టివిఎస్ ఎక్స్ ఎల్ వాహనాన్ని వెనక నుండి ఢీకొట్టడంతో ఒకరు మృతిచెందగా, మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన చేర్యాలలో గురువారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు. అకునూరు గ్రామానికి చెందిన కడుదూరి బాలయ్య, మనవరాలు కీర్తనతో కలిసి టివిఎస్ ఎక్‌సెల్‌పై అంగడి బజారు నుండి బస్టాండ్ వైపు వెళ్తున్న క్రమంలో పాత బస్టాండ్ సమీపంలో మొక్కజోన్న కంకుల లోడుతో వెళ్తున్న లారీ అతి వేగంగా వచ్చి వెనుక నుండి వచ్చి ఢీకొట్టడంతో ఇద్దరికి తీవ్ర గాయాలైనట్లు తెలిపారు. అది గమనించిన స్థానికులు వెంటనే చికిత్స కోసం సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా కీర్తన పరిస్థితి విషమంగా ఉండ డంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించాగా పరిస్థితి విషమించి మృతి చెందినట్లు తెలిపారు. కాగా కీర్తన తాత బాలయ్య చికిత్స పొందుతున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

దాదాయిపల్లిలో గ్రామసభ బహిష్కరణ

అభివృద్ధి నిధులు కేటాయింపులో నిర్లక్ష్యం ఎందుకు..?

టేక్మాల్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :

టేక్మాల్ మండల పరిధిలోని దాదాయి పల్లి గ్రామంలో గ్రామ సభను పాలకవర్గం బహిష్కరించింది. గ్రామానికి రావల సిన అభివృద్ధి నిధులు మంజూరు చేయకపోవడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ గ్రామసభను బహిష్కరించారు. గురువారం నిర్వహించిన గ్రామ సభకు పాలకవర్గ సభ్యులు ప్రజలు ఎవరూ హాజరు ఆయా శాఖ అధికారులే హాజరయ్యారు. ప్రజలందరూ ఐక్యంగా సహకరించినందుకు గ్రామ సర్పంచ్ నరసింహారావు దేశ్ పాండే మాట్లాడుతూ అన్ని గ్రామాలకు కేటాయించినట్టుగా అభివృద్ధి నిధులు కేటాయించకపోవడం పట్ల నిరసన వ్యక్తం చేస్తున్నట్లు ఆయన చెప్పారు. పాలకవర్గం తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి గ్రామస్తులు గ్రామసభను బహిష్కరించడం పట్ల గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామ అభివృద్ధి మన హక్కుల సాధన కోసం మీరు స్వచ్ఛందంగా తీసుకున్న ఈ నిర్ణయం మా గ్రామ ఐక్యతను ప్రతిబింబిస్తుంది. ఈ ఐక్యతతోనే మన సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. కలిసికట్టుగా ఉండి, మా గ్రామానికి రావలసిన అభివృద్ధి పనులు సదుపాయాలు సాధించుకుందామన్నారు. మధ్యాహ్నం వరకు వేచి చూసి జిల్లా పంచాయితీ అధికారి యాదయ్య, ఎంపిడిఒ రియాజోద్దిన్, మండల అధికారులు గ్రామాన్ని సందర్శించి గ్రామ సభను నడిపించే ప్రయత్నం చేశారు.

ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు ఎప్పుడు

మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చరా...

వార్డు సభలో సిఎం రేవంత్‌రెడ్డికి లేఖ

సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 2,ప్రభాతవార్త :

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పేరుతో గ్రామాల్లో గ్రామా సభలు, మున్సి పాలిటీలో వార్డు సభలు నిర్వహించడం బాగానే ఉన్నప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు ఎప్పుడు చేస్తారని.. మహిళలకు ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయడం లేదని.. వృద్ధులకు ఇస్తామన్న రూ. 4 వేల పెన్షన్ ఎటుపోయిందని ప్రశ్నిస్తూ గురువారం 38వ వార్డులో నిర్వ హించిన వార్డుసభలో వార్డు కౌన్సిలర్ ధర్మవరం బ్రహ్మం సిఎం రేవంత్‌రెడ్డికి రాసిన లేఖను మున్సిపల్ అధికారులకు అంద జేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందలేదని మహాలక్ష్మి రూ. 2500 అడ్రస్ లేదని మహిళల సంఘాలకు వడ్డీలేని రుణాలు అందడం లేదన్నారు. రూ.500లకే గ్యాస్ సిలిండర్ అని గ్యాస్ కొట్టారు తప్ప ఇప్పటికి వరకు రూ.500లకు గ్యాస్ సిలిండర్ ఇచ్చిన దఖాలలు లేవన్నారు.కళ్యాణలక్ష్మి, షాదిముూబారక్ పథకంలో అదనంగా తులం బంగారం ఇస్తామని చెప్పిన హామీ అడ్రస్ లేదన్నారు.కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ 38వ వార్డు ప్రజల పక్షాన లేఖ అందజేశారు.

గ్రామాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ దివ్యదేవరాజన్, కలెక్టరన ప్రావీణ్య

కొండాపూర్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:

కొండాపూర్ మండలం తోగార్పల్లి గ్రామంలో గురువారం ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధిశాఖ కమిషనర్ దివ్యదేవరాజన్, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ దివ్యదేవ రాజన్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం కీలక మని తెలిపారు. మహిళలు సంకల్పిస్తే ఏదైనా సాధించ గలరని అన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో సిసి రోడ్లు, శానిటేషన్ పనులు, పంచాయతీ భవనాలు నిర్మించుకోవ చ్చని వివరించారు. ఉపాధి కార్డుదారులకు 100 రోజుల పని కల్పించాలని, వేసవిలో కూలీలకు తాగునీరు, నీడ వంటి సదు పాయాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్త వేరు చేసి అందించాలని గ్రామ ప్రజలను కోరారు. జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళి కలో భాగంగా గ్రామాల్లో శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. ప్రభుత్వ పథకాలు అర్హు లైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. అనంతరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న మహిళాభవనం పనులను కమి షనర్ పరిశీలించారు. గ్రామపంచాయతీ కార్యా లయాన్ని సందర్శించి ఉపాధిహామీ పథకం కింద చేపట్టిన పనులను సమీక్షించారు. ఈ కార్య క్రమంలో జడ్పి సిఈఒ జానకిరెడ్డి, పిడి డిఆర్‌డిఒ జ్యోతి, గ్రామసర్పంచి దివ్యవాణిప్రశాంత్‌గౌడ్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్ దివ్య దేవరాజన్, కలెక్టర్ ప్రావీణ్య









మండలంలో ఘనంగా హనుమాన్ జయంతి

అల్లాదుర్గం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: మండల కేంద్రమైన అల్లాదుర్గంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం హనుమాన్‌జయంతిని భక్తులు ఘనంగా జరుపుకున్నారు. అల్లాదుర్గం, ముస్లాపూర్ గ్రామాల్లోని ఆంజనేయస్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

నల్లవాగులో గుర్తు తెలియని మృతదేహం

సిర్గాపూర్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:
మండలంలోని నల్లవాగు తూము సమీపంలో గుర్తు తెలియని మృతదేహం లభ్యమయినట్లు ఎస్ఐ మహేష్ తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం... గ్రామానికి చెందినవారి సమాచారం మేరకు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించగా, మృతుడు 45 నుంచి 50 సంవత్సరాల వయసుగలవాడని ఎస్ఐ పేర్కొన్నారు. గుర్తు తెలియని మృతదేహాన్ని గుర్తించినవారు ఫోన్ నెంబరు 8712656759కు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ మహేష్ సూచించారు.

యథేచ్ఛగా కృత్రిమ ఇసుక తయారీ

మట్టి తవ్వకాలు జరుగుతున్న దృశ్యం

సంగారెడ్డి బ్యూరో ఏప్రిల్ 2, ప్రభాతవార్త:
సంగారెడ్డి నియోజకవర్గ పరిధిలోని కంది మండలం పరిధిలోని బ్యాతోల్ ఆరుట్ల గ్రామాలలో నిబంధనలకు ఉల్లంఘిస్తూ కృత్రిమ ఇసుకతయారీ పనులు జరుగుతున్నా, అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై స్థానిక జిపిఓ ప్రసాద్‌ను వివరణకోరగా, తాము అక్కడకు వెళ్లినప్పుడు ఇసుక తయారీ జరగడంలేదని, మేములేని సమయంలో జరుగుతున్నట్లు తెలుస్తోందని ఆయన పేర్కొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్‌కు నివాళులర్పించిన మంత్రి దామోదర్

సంగారెడ్డి మున్సిపాలిటీ ఏప్రిల్ 2, ప్రభాతవార్త:
సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 316వవర్ధంతి సందర్భంగా బుధవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలోరాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖమంత్రి దామోదర్ రాజనర్సింహ పాల్గొని చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, అదనపు జిల్లా కలెక్టర్ మాధురి, అదన జిల్లా కలెక్టర్ (స్థానిక సంస్థలు) పాండు, జిల్లా బిసి సంక్షేమశాఖ అధికారి జగదీష్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టు రాష్ట్రానికి గుండె లాంటిది

-కేంద్రమంత్రి సిఆర్ పాటిల్ వ్యాఖ్యలను ఖండించిన వంటేరు ప్రతాప్‌రెడ్డి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:
కేంద్ర జల వనరుల శాఖ మంత్రి సిఆర్ పాటిల్ కాళేశ్వరంపై లక్ష కోట్లు వృథా అయ్యాయని చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి తెలిపారు. గురువారం గజ్వేల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎడారిగా ఉన్న రాష్ట్రాన్ని కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో కెసిఆర్ సస్యశ్యామలం చేశారని గుర్తుచేశారు. 3లక్షల కోట్ల మెట్రిక్ టన్నుల వరి రాష్ట్రంలో పండిందని, గతంలో ఎన్నడూ లేనివిధంగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో రైతుల కళ్లలో ఆనందం చూస్తున్నారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ రాష్ట్రానికి గుండెకాయ లాంటిదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై జరిగిన నష్టాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఎందుకు వివరించలేకపోతున్నారో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. గడిచిన పది సంవత్సరాల కాలంలో నరేంద్రమోడి ప్రభుత్వం 150లక్షల కోట్లు అప్పుచేసి సంక్షేమ పథకానికి వినియోగించారు, ఏ ఒక్క నూతన ఇరిగేషన్ ప్రాజెక్టును కట్టారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి గడిచిన 27 మాసాలలో మూడు లక్షల కోట్లు అప్పుచేసి అభివృద్ధి కార్యక్రమాలు చేశారని గొప్పలు చెప్పుకోవడం తప్ప, రాష్ట్రంలో ఏ ఒక్క కొత్త ప్రాజెక్టును నిర్మించలేదన్నారు. కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వానికి కాళేశ్వరం ప్రాజెక్టు, మల్లన్నసాగర్, కొండ పోచమ్మసాగర్, రంగనాయకసాగర్, అన్నారం సుందిళ్ల బ్యారేజీలు కనిపించడంలేదా అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఇంకా పూర్తి కాలేదని, కెనాల్స్ నిర్మాణం చేసేది ఉందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులలో తట్టెడు మట్టి కూడా తీయలేదని మండిపడ్డారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ కళ్యాణ్‌కార్ పద్మా బాయి, కౌన్సిలర్లు మురళి, బాబురావు, అత్తెల్లి శ్రీనివాస్, భవాని, మౌనిక, మన్నె రూప, పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, గంగిశెట్టి రవీందర్, గుంటుకు రాజు, గోలి సంతోష్, గడియారం స్వామిచారి తదితరులు పాల్గొన్నారు.

ఖేడ్ పట్టణంలో గ్రామసభ

నారాయణఖేడ్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:
ప్రజాపాలన ప్రగతిప్రణాళిక 99రోజుల కార్యక్రమంలోభాగంగా గురు వారం తెలంగాణాప్రజాప్రభుత్వం ఆదేశానుసారం, నారాయణఖేడ్ మున్సిపల్‌పరిధిలోని చాండ్‌ఖాన్‌పల్లిలో వార్డు నెం.1,8, పోస్ట్ ఆఫీస్‌దగ్గర వార్డునెం.7,9,12,13,14,15, ఎడ్ల బజారులో వార్డునెం.5,6,10,11, మంగళోపేట్‌లో వార్డునెం.2,3,4లకు సంబంధించి వార్డుసభలు నిర్వహించారు. ఆ సభలలో ప్రజలకు ప్రజాప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన స్క్రీన్‌ల ద్వారా తెలియజేసారు. సభల్లో మున్సిపల్‌చైర్మెన్, వైస్‌చైర్మెన్, కమిషనర్, కౌన్సిలర్స్, ప్రత్యేకఅధికారులు, సిబ్బంది, టిఎంసి, ఎస్‌హెచ్‌జి మెంబర్స్ అలాగే వార్డుప్రజలు పాల్గొన్నారు.

సఖి కేంద్రాన్ని తనిఖీచేసిన న్యాయమూర్తి

సఖి కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న న్యాయమూర్తి సౌజన్య

సంగారెడ్డి టౌన్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:
జాతీయ, రాష్ట్ర, జిల్లా న్యాయసేవాధికారం సంస్థ ఆదేశాల మేరకు గురువారం సంగారెడ్డి పట్టణంలోని శిశు గృహ, జువైనల్ జస్టిస్ బోర్డు, సఖీ కేంద్రాలను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య ఆకస్మికంగా తనిఖీచేశారు. చిన్నారుల పట్ల ప్రత్యేకశ్రద్ధ వహించాలని బాధితులకు న్యాయమూర్తి సూచించారు. ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో మెలగాలన్నారు. జువైనల్ జస్టిస్ బోర్డులో బాలలహక్కులరక్షణ చట్టంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జువైనల్ జస్టిస్ న్యాయమూర్తి కె.ధనలక్ష్మి, సఖి, శిశుగృహ అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి

మనోహరాబాద్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:
మనోహరాబాద్ మండలంలోని కల్లకల్ గ్రామంలో హనుమాన్ జయంతి ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని పురాతన హనుమాన్ ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఉదయంనుంచే భక్తులు భారీగా తరలివచ్చారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య అభిషేకం, అలంకరణ కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. భక్తిపాటలు, హనుమాన్‌చాలీసా పారాయణం నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్రామపెద్దలు, యువకులు కలిసి వేడుకలను సమన్వయంచేయగా కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది. ఈసందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

లేబర్ కోడ్స్ రద్దుచేయాలి

-సిఐటియు కార్మికసంఘం జిల్లా నాయకులు జి.శ్రీధర్‌రావు

గుమ్మడిదల, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:
కేంద్రప్రభుత్వ తెచ్చిన ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు నశించాలి. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి. ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించాలని, రైతాంగ సమస్యను పరిష్కరించాలని సిఐటియు న్యూల్యాండ్‌పరిశ్రమ కార్మికసంఘం జిల్లా నాయకులు జి.శ్రీధర్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. బుధవారం గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని బొంతపల్లి న్యూల్యాండ్ పరిశ్రమ ఎదుట నిరసన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో దేవేందర్, వీరేశం, రవి, హుస్సేన్, సుబ్రహ్మణ్యం, సత్తార్, గోపాల్‌రెడ్డి, లక్ష్మీపతి, దశరథరావు, నాగరాజు, వర్మ, రాంబాబు, శ్రీనివాస్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీలక్ష్మీనరసింహస్వామి జాతర

-పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్

నర్సాపూర్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:
నర్సాపూర్ మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన బోయిని కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో అంగరంగవైభవంగా శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహించారు. ఈ బ్రహ్మోత్సవాలకు ముఖ్యఅతిథిగా మెదక్ జిల్లా బిజెపిపార్టీ అధ్యక్షులు వాల్‌దాస్ రాధామల్లేష్‌గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అగ్నిగుండాల్లోపాల్గొని ప్రత్యేకపూజలు చేశారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్‌తోపాటు వార్డ్‌సభ్యులు బోయిని శివలక్ష్మి, లక్ష్మి, నర్సింలు, ఎర్రగొల్ల లక్ష్మి, గోపాల్ యాదవ్, చాకలి మణమ్మ, భూమయ్య, మాజీ సర్పంచ్ బోయిని కృష్ణ, మాజీ ఉపసర్పంచ్ గణేష్‌గౌడ్, మాజీ ఎంపిటిసి వాల్దాస్ రామగౌడ్, బోయిని రవి, శివయ్య, బాలింగు శరబయ్య, వాల్దాస్ నవీన్‌గౌడ్, శ్రీశైలం, శ్రీనివాస్‌గౌడ్, సత్యగౌడ్, చాకలి ఆంజనేయులు, ఆదిభాగులు, పెద్దపులి సతీష్, శ్రీనివాస్, బోయిని బక్కులు, బోయిని మల్లయ్య, ఆదికిషన్ నగ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

-గ్రామ సభలో సర్పంచ్ శ్రీనివాసరావు

సిర్గాపూర్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:
గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని మండల కేంద్రమైన సిర్గాపూర్ సర్పంచ్ శ్రీనివాసరావు అన్నారు. గురువారం పంచాయితీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామ సభలో సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల అభిప్రాయాన్ని సేకరించారు. గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరు తమ వంతు సహకరించాలని గ్రామస్థులకు సర్పంచ్ సూచించారు.

బిసి సంక్షేమశాఖ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు

సంగారెడ్డి మున్సిపాలిటీ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:
సర్వాయి పాపన్నగౌడ్ 316 వ వర్ధంతి సందర్భంగా గురువారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమానికి కలెక్టర్ హాజరై జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదురుగా గల సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి కలెక్టర్ ప్రావీణ్య, బిసి కులసంఘాల ప్రతినిధులు, అధికారులు తదితరులు పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

-అల్లాదుర్గం గ్రామసభలో మండల ప్రత్యేక అధికారి

అల్లాదుర్గం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:
ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమపథకాలను అర్హులందరు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి కరుణాకర్ అన్నారు. గురువారం మండలకేంద్రమైన అల్లాదుర్గంలో ప్రజాపాలన ప్రగతిప్రణాళికలో భాగంగా గ్రామసర్పంచ్ మద్దూరి సౌమ్య అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో మండల ప్రత్యేక అధికారి మాట్లాడుతూ గ్రామసభల ద్వారా ప్రజల సమస్యలు ప్రభుత్వం దృష్టికి వస్తాయని, ఫలితంగా ప్రభుత్వం సమస్యలను పరిష్కరిస్తుందన్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలపై గ్రామసభలో చర్చించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ చంద్రశేఖర్, విద్యుత్ ఏఈ అబ్దుల్ నవాజ్, పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్, ఉపసర్పంచ్ కళాయి పాండు, వార్డుసభ్యులు, అంగన్‌వాడి టీచర్లు, ఆశావర్కర్లు, ఆయా శాఖల అధికారులు, బిజెపి నాయకులు కాల రాములు, కాంగ్రెస్ నాయకులు మద్దూరి సురేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల మేలు కోసమే ప్రజాపాలన

-కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్

నర్సాపూర్ రూరల్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:
ప్రజల మేలు కోసమే ప్రభుత్వం ప్రజాపాలన-ప్రగతిప్రణాళిక నిర్వహిస్తుందని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్ అన్నారు. గురువారం నర్సాపూర్‌మండలం రెడ్డిపల్లిగ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన ప్రగతిప్రణాళిక గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలన ప్రభుత్వం ప్రజలకు మరింత మేలుచేయడం కోసం చేపట్టిన ప్రజాపాలన ప్రగతిప్రణాళిక కార్యక్రమం ద్వారా గ్రామస్థాయిలో ప్రజల సమస్యలను నేరుగా వినడం, వాటిని త్వరగా పరిష్కరించడం, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడం లక్ష్యంగా గ్రామసభలు నిర్వహిస్తున్నాం అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పద్మావతి అశోక్‌గౌడ్, స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శి రమేష్, పాలకవర్గ సభ్యులు, అధికారులు, గ్రామస్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ఉత్సవమూర్తులు శివపార్వతులకు క్షీరాభిషేకం

సదాశివపేట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:
హనుమాన్ జయంతి సందర్భంగా సదాశివపేటలోని శ్రీభ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి దేవాలయంలో మిత్రబృందం భక్తులసమక్షంలో విశేషంగా పూజలు జరిగాయి. బసవరాజుస్వామి శివపంచాక్షరి శతనామావళి పఠిస్తుండగా భక్తులు స్వామివారికి పంచామృతాలతో అభిషేకంచేశారు. దాతల సహకారంతో ఆలయంలో కొలువైన భక్తవత్సలుడైన శివుడు, పార్వతీదేవి ఉత్సవమూర్తులకు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు.

అన్నప్రసాద వితరణ

గజ్వేల్ టౌన్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:
గజ్వేల్ పట్టణంలోని లైట్‌మోటార్ వర్కర్స్‌యూనియన్ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం హనుమాన్‌జయంతి సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట అన్నప్రసాదవితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. యూనియన్ సభ్యులు మాట్లాడుతూ హనుమాన్‌జయంతిని పురస్కరించుకొని భక్తులకు తమయూనియన్ ఆధ్వర్యంలో అన్నప్రసాదాన్ని అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్‌సభ్యులు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

తంపూర్ జిపి నిధుల దుర్వినియోగంపై విచారణ జరపాలి

టేక్మాల్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త : మండల పరిధిలోని తంపూర్ గ్రామపంచాయతీకి ఇటీవల మంజూరైన 15 ఫైనాన్స్ నిధుల్లోంచి ఎలాంటి తీర్మానాలు లేకుండా 9 లక్షల 25 వేల రూపాయలను దుర్వినియోగం చేశారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం జరిగిన గ్రామ సభలో లెక్కలు తేల్చలని పట్టుబట్టారు. ఇందుకు సంబంధించిన రికార్డులను చూపాలని పంచాయతీ కార్యదర్శి పోచయ్యను కోరగా ఆయన నిరాకరించడంతో గ్రామస్తులు ఆగ్రహించారు. ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించి తక్షణమే గ్రామ పంచాయతీలో జరిగిన అవినీతిపై సమగ్ర

ఎంపిడిఓ ఎదుట కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న తంపూర్ గ్రామస్తులు

విచారణ జరపాలని వినతిపత్రం సమర్పించారు. ఇందుకు సంబంధించిన రికార్డులు చూపాలని పట్టుబట్టారు. గ్రామ కార్యదర్శి పోచయ్య రికార్డులను మూడు నెలలుగా నమోదు చేయలేదని తేలింది. పంచాయతీ నిధులపై ఇంత నిర్లక్ష్యం చూపడం ఎమిటని గ్రామస్తులు మండిపడ్డారు. ఇంతలో కొంత మంది కార్యదర్శులు తంపూర్ కార్యరద్శిని వెనకేసురావడం పై పలు అనుమానాలు రేక్కెత్తించాయి, ఆ పంచాయతీకి ఈ కార్యదర్శులకు ఏంసంబంధం అంటూ నాయకులు మండిపడుతున్నారు. ఎవరి పంచాయతీలను వారు చూసుకోవాలన్నారు. గ్రామ పంచాయతీలకు ఇటీవల మంజూరైన నిధులను ఆయా పంచాయతీల్లో తీర్మానాల లేకుండా నిధులను డ్రాచేశారని అన్ని పంచాయతీలలో నిధుల దుర్వినియోగంపై సమగ్ర విచారణ చేయాలని వారు డిమాండ్ చేశారు.

ఎంపిడిఓ వివరణ...

పై విషయమై ఎంపిడిఓ రియజోద్దిన్ అడగగా గ్రామ పంచాయతీలో అవినితీ జరిగిందని గ్రామస్తులు కార్యదర్శి పోచయ్యను నిలదీయగా అక్కడ కార్యదర్శి జిపి రికార్డులను చూపకపోవడంతో మండల కార్యలయానికి వచ్చారన్నారు. తీరచూడగా మూడు నెలలుగా పంచాయతీ రికార్డులు రాయ లేదన్నారు. అవినీతి జరగనప్పుడు ఎవరు అడిగిన రికార్డులు చూపించాలన్నారు. ఈ విషయంపై విచారణ చేసి చర్య తీసుకుంటామని ఎంపిడిఓ తెలిపారు.

శ్రీ మల్లికార్జునస్వామిని దర్శించుకున్న దేవాదాయశాఖ ఆర్‌జెసి

కొమురవెల్లి, ఏప్రిల్ 2,ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ కొమురవెల్లి మల్లికార్జునస్వామి దేవాలయాన్ని రాష్ట్ర దేవాదాయశాఖ రీజినల్ జాయింట్ కమిషనర్(ఆర్‌జెసి) ఎం.రామకృష్ణరావు గురువారం సందర్శించారు. ఆయనకు ఆలయ అధికారులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి భక్తులకు అందిస్తున్న సౌకర్యాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. భక్తులకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో, సిబ్బంది,అధికారులు ఉన్నారు.



ప్రభుత్వం సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

బెజ్జంకి, ఏప్రిల్ 2,ప్రభాతవార్త : రాష్ట్ర సర్కార్ పేదల సంక్షేమానికి అమలు చేస్తున్న పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ ముక్కిస కవిత రత్నాకర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని లక్ష్మీపూర్‌లో గురువారం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికలో 99 రోజుల ప్రణాళికలో భాగంగా సర్పంచ్ కవిత రత్నాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామస్తులు గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. సభలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ప్రత్యేక అధికారి యాదయ్య, కార్యదర్శి అనూష, హెచ్ఎం ఎం.డి.సద్దుద్దీన్, విద్యుత్ లైన్ ఇన్స్ పెక్టర్ మల్లయ్య, అంగన్‌వాడీ టీచర్ వెంకటలక్ష్మీ, ఎన్ఎం వినోద, ఉప సర్పంచ్ గంగాధర హరీష్, వార్డు సభ్యులు, సీఎలు, వివోలు, అశాకార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

కొమురవెల్లిలో...

మండల పరిధిలోని రసులాబాద్ గ్రామంలో సర్పంచ్ పచ్చిమడ్ల అనూష స్వామిగౌడ్ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామసభ నిర్వహించారు.గ్రామ సభలో రెండున్నర సంవత్సరాల ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి పనులను ప్రత్యేక అధికారి ఎపిఎం ప్రజలకు వివరించారు. కాగా గ్రామ సభలో ఆరు గ్యారెంటీలను అమలు చేయడం లేని ప్రజలు ప్రశ్నించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులై ఉండి రాకపోతే వెంటనే కార్యదర్శికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు,వార్డు సభ్యులు మల్లేశం, రాధిక, లక్ష్మీ పర్శరాములు, శ్రీకాంత్, గ్రామ ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

జీపీ లెక్కలు చెప్పట్లేదని ఆందోళన...!

పనులు చేయకుండానే నిధులు విత్ డ్రా చేశారని ఆరోపణ

తూ తూ మంత్రంగా గ్రామసభ

అక్కన్నపేట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

గ్రామపంచాయతీ నిధుల లెక్కలు చూపడం లేదని నిరసిస్తూ వార్డు సభ్యులు, గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. అక్కన్నపేట మండలం కేశనాయక్ తండా గ్రామంలో గురువారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు అనిల్, గ్రామస్తులు రాజు తదితరులు మాట్లాడుతూ సమస్యల వలయంలో తండా కొట్టుమిట్టాడుతుందని, సమస్యలను చెప్పుకుందామని పంచాయతీ కార్యదర్శికి ఫోన్ చేసిన కనీసం ఫోన్ ఎత్తడం లేదని వాపోయారు. రోజు కలుషిత నీరు తాగుతున్నామని, పంచాయతీ బావిలో చెత్తావెదారంతో నీరంతా కలుషితమైందన్నారు. అదేవిధంగా వార్డు సభ్యులకు చెప్పకుండా తీర్మానాలు లేకుండా నిధులను విత్ డ్రాలు చేసుకుంటున్నారని ఆరోపించారు. పనులు చేయకుండానే దాదాపు రూ.లక్షకు పై చిలుకు పంచాయతీ కార్యదర్శి తీసుకోవడం ఏమిటనే నిలదీశారు. తండాల్లో పారిశుధ్యం పడకేసిందని, వీధికుక్కల సైరవిహారం చేస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించాల్సిన గ్రామసభను తూతూ మంత్రంగా నిర్వహించడం పట్ల గ్రామస్తులు అగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర గీతం కూడా ప్రజలకు సరిగ్గా వినిపించకుండా, సమస్యలను గుర్తించడం, ఫిర్యాదుల పెట్టే, రిజిస్టర్ తదితర నియమాలను పాటించకుండా గ్రామసభ నిర్వహించడంపై గ్రామస్తులు వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి ని ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి నిధుల అక్రమాలపై సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

సమస్యల పరిష్కారానికే వార్డు సభలు

మున్సిపల్ చైర్మన్ గంగిశెట్టి చందన రవీందర్

గజ్వేల్, ఏప్రిల్ 2 (ప్రభాతవార్త):

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం మున్సిపల్ పరిధిలోని 20 వార్డులలో వార్డు సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ గంగిశెట్టి చందన రవీందర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసమే వార్డు సభలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వార్డు సభలలో ప్రజలు వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

పారిశుధ్యం, మౌలిక వసతులు, ఇతర సేవలకు సంబంధించి ప్రజలు అందించిన ఫిర్యాదులను అధికారులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కళ్యాణ్‌కార్ పద్మాబాయి, స్థానిక సిఐ ముత్యం, మున్సిపల్ మేనేజర్ సుధాకర్‌రెడ్డితో పాటు ఆయా వార్డుల కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి

నాగల్‌గిద్ద, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:
మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో గురువారం హనుమాన్ జయంతి వేడుకలను భక్తులు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లోని ఆంజనేయస్వామి ఆలయాలకు చేరుకుని ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయాలకు చేరుకున్న భక్తులకు అన్నదానవితరణ కార్యక్రమాలు నిర్వహించారు. మండల పరిధిలోని ముక్తాపూర్‌లో ఆలయంతో పాటు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఆంజనేయస్వామి చిత్రపటంముందు చిన్నారులు చేసిన భజనలు భక్తులను ఆకట్టుకున్నాయి.

నేటి నుంచి బేతాళ స్వామి జాతర

-మెదక్ జిల్లాలోనే అతిపెద్ద జాతరగా బేతాళ స్వామి జాతర

అల్లాదుర్గం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:
మండలకేంద్రమైన అల్లాదుర్గంలో కొలువుండి భక్తులచే నిత్య పూజలందుకుంటున్న బేతాళస్వామి ఉత్సవాలు ఈనెల 3వ తారీఖు నుంచి వారంరోజుల పాటు భక్తుల కోలాహలం మధ్య ప్రారంభం అవుతున్నాయి. మెదక్ జిల్లాలో ఏడుపాయల వనదుర్గాభవానీమాత జాతర తర్వాత అతి పెద్ద జాతరగా అల్లాదుర్గం బేతాళస్వామి జాతర కొనసాగుతూ వస్తోంది. బేతాళస్వామిని దర్శించుకునేందుకు తెలంగాణతోపాటు కర్నాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి దర్శించుకుని మొక్కు బడులు చెల్లించుకుంటూ ఉంటారు. ఉత్సవాలను పురస్కరించుకుని మండలంలోని ఆయా గ్రామాల నుంచి అందంగా ఎడ్లబండ్లను అలంకరించుకుని ఆలయం చుట్టూ తిప్పుతూ ఉంటారు. జాతర ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 3న పోలేరమ్మకు బోనాలు, 4న పోచమ్మ తల్లికి బోనాలు, 5న దుర్గమ్మ దేవతకు బోనాలు, 6న బేతాళస్వామికి బోనాలు, 7 సాయంత్రం 4 గంటల నుంచి ఎడ్లబండ్ల ప్రదర్శన, 8న భాగవతాలు, 9న భజనలు, 10న వినోద కార్యక్రమాలు, 11న పాచిబండ్ల ప్రదక్షణలతో వేడుకలు ముగుస్తాయని ఆలయకమిటీ బాధ్యులు, జాతరనిర్వాహకులు ఈ.అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో ముగిసేందుకు పోలీసు బందోబస్తును ఏర్పాటుచేసినట్లు సిఐ రేణుక, ఎస్ఐ శంకర్‌లు తెలిపారు.

గ్రామ సభలు విజయవంతం

న్యాల్‌కల్ గ్రామసభలో పాల్గొన్న తహసీల్దార్ ప్రభులు దృశ్యం

న్యాల్‌కల్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:
99 రోజుల ప్రణాళిక కార్యక్రమాన్ని పురస్కరించుకుని మండలంలోని ఆయాగ్రామాల్లో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలు విజయవంతం అయ్యాయి. మండలకేంద్రమైన న్యాల్‌కల్‌లో నిర్వహించిన గ్రామసభకు తహసీల్దార్ ప్రభులు, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, సర్పంచి జ్యోతిప్రవీణ్ కుమార్, ఉపసర్పంచి సరోజ ఆంజనేయులు, వార్డుసభ్యులు, గ్రామస్థులు, ఆయాపార్టీల నాయకులు పాల్గొని గ్రామాభివృద్ధికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు.

మంగల్‌పేటలో ఘనంగా హనుమాన్ జయంతి

-అత్యధికంగా హాజరైన భక్తులు

నారాయణఖేడ్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:
హనుమాన్ జయంతిని పురస్కరించుకొని నారాయణఖేడ్ పట్టణంలోని మంగల్‌పేట్‌లో, నారాయణఖేడ్‌లోని ఆయాఆలయాలలో, మండలంలోని గ్రామగ్రామాన గురువారం అర్చకులు మోహన్ జ్యోషి ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. స్వామివారికి నిర్వహించిన పంచామృత అభిషేకం, తమలపాకుల అర్చన, యజ్ఞం తదితర కార్యక్రమంలో భక్తులు ఏనాడూ లేనివిధంగా భారీసంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ఎల్గోడ్ల రాములు, బిఎస్ వీరిశెట్టి, శెట్టి శంకర్, మెడికల్ హనుమండ్లు, కోటగిరి సత్యనారాయణ, రాంచందర్, మాధరాంచందర్, నాగభూషణం, ఉప్పరి రాములు, ఎల్గోడ్ల అంజన్న, నర్సింలు, తులిసిదాస్, బోద్దుపాండు, కుమ్మరి, అంబదాస్, పూజారి, యాదయ్య, రాజు, ఎల్గోడ్ల రవి, మంగల్పేట్ కాలనీవాసులే కాక, అన్ని కాలనీలకు చెందినవారు, పరిసర ప్రాంతాలనుండి అధికసంఖ్యలో రావడం ప్రత్యేకం అని నిర్వాకులు తెలిపారు.

వీరన్నగూడెంలో బోరు ఏర్పాటు

-కనీస వసతులు కల్పించడం మా బాధ్యత

-10వవార్డు కౌన్సిలర్ షేక్ గౌసియా హుస్సేన్

గుమ్మడిదల, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:
గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని 10వవార్డు వీరన్నగూడెంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు బోరు ఏర్పాటు పనులను ప్రారంభించారు. వార్డు కౌన్సిలర్ షేక్ గౌసియాహుస్సేన్ చొరవతో మంగళవారం సాయంత్రం ఈపనులకు శ్రీకారంచుట్టారు. మున్సిపల్‌చైర్మన్ చిన్న పాపని కుమార్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై బోరు బావి త్రవ్వక పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా 10వ వార్డు కౌన్సిలర్ షేక్ గౌసియా హుస్సేన్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన మౌలికసదుపాయాల కల్పనలో మున్సిపాలిటీ ఎలాంటి నిర్లక్ష్యం చేయదని, ఎక్కడ సమస్యలు ఉన్నా వెంటనే పరిష్కార చర్యలు చేపడతామని తెలిపారు. తాగునీటి సమస్యలతో పాటు ప్రజలకు కావాల్సిన అన్నివసతులు సమకూర్చడానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వార్డుకౌన్సిలర్లు రాజశేఖర్, నాయకులు వేణు, ఫయాజ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

కెవిపిఎస్ డైరీని ఆవిష్కరించిన ఎస్ఐ

కెవిపిఎస్ డైరీని ఆవిష్కరిస్తున్న ఎస్ఐ రామకృష్ణ

నాగల్‌గిద్ద, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:
కెవిపిఎస్ డైరీ, క్యాలెండర్‌ను గురువారం ఎస్ఐ రామకృష్ణ ఆవిష్కరించారు. ఈసందర్భంగా కెవిపిఎస్ నాయకులు గణపతి, సంతోష్‌లు మాట్లాడుతూ అణగారినవర్గాల అభివృద్ధే లక్ష్యంగా కెవిపిఎస్ పనిచేస్తోందని కెవిపిఎస్ నాయకులు పేర్కొన్నారు.

గ్రామ సభల్లో అభివృద్ధి అంశాలపై విస్తృత చర్చ

లక్ష్మీసాగర్ గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపిడిఓ ఆనంద్‌మేరీ

పుల్‌కల్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:
ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి పుల్‌కల్ మండలంలోని సింగూర్, పుల్‌కల్, పెద్దారెడ్డిపేట, మంతూర్, రాయపాడు, లక్ష్మీసాగర్, చౌటకూరు మండలంలోని సుల్తాన్‌పూరర్, కోర్పోల్, శివంపేట తదితర గ్రామాల్లో గురువారం ప్రత్యేక గ్రామసభలను నిర్వహించారు. గ్రామాభివృద్ధి, ప్రజాసమస్యల పరిష్కారం, సంక్షేమపథకాల అమలు లాంటి అంశాలపై గ్రామ సభల్లో విస్తృతంగా చర్చించాఆరరు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను, అందుకున్న సంక్షేమ పథకాల వివరాలను ప్రజలు గ్రామ సభ దృష్టికి తీసుకుపోయారు. తాము సమస్యలను ఎదుర్కోకుండా పాలన సాగించాలని ప్రజలు గ్రామసభలో వివరించారు. ప్రజల సమస్యలను నమోదు చేసి సంబంధితశాఖ అధికారులకు పంపించి సమస్య పరిష్కారం అయ్యేలా చేస్తామని అధికారులు హామీ చేశారు. కార్యక్రమాల్లో మండల ప్రత్యేక అధికారులు, మండల అభివృద్ధి అధికారి, ఎంపిఓ, తహసీల్దార్, ప్రజాప్రతినిధులు, ఆయా రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలను పరిష్కరించేందుకే ప్రజాపాలన ప్రగతిప్రణాళిక

-మున్సిపల్ చైర్ పర్సన్ మునిపల్లి అంజమ్మ

మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ అంజమ్మ

సదాశివపేట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:
ప్రజల సమస్యలు పరిష్కరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ అన్నారు. గురువారం 19,20 వార్డులలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను తు.చ. తప్పకుండా అమలుచేయడం జరుగుతుందన్నారు. రానున్నరోజులలో మరెన్నో సంక్షేమపథకాలను అందజేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం సమస్యల దరఖాస్తులను స్వీకరించారు. రిటైర్డ్ ఉపాధ్యాయ ఉద్యోగులసంఘం ఆధ్వర్యంలో భవనానికి స్థలం కేటాయించాలని వినతిపత్రం చేశారు. ఈకార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ. తాజా మాజీ కౌన్సిలర్ పట్లూర్ నాగరాజుగౌడ్, మున్సిపల్ ఇంజనీర్ రాజేష్, విద్యుత్ ఏఈ మధుసూదన్‌రెడ్డి, వార్డు పెద్దలు కోట రుక్మయ్య, అశోక్, సాగర్, శ్రీనివాస్, కనక బుచ్చప్ప, ఆర్పీలు, మున్సిపాలిటీ సిబ్బంది. వార్డుప్రజలు పాల్గొన్నారు.

గుమ్మడిదలలో గ్రామసభలు

గుమ్మడిదల, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:
తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో భాగంగా గుమ్మడిదల మండలపరిధిలోని పలు గ్రామపంచాయతీలలో గ్రామసభలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా అనంతారం, కానుకుంట, రామ్‌రెడ్డి బాయ్, నాగిరెడ్డిగూడెం, మంబాపూర్, నల్లపల్లి, కొత్తపల్లి, వీరారెడ్డిపల్లి, గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించి, గ్రామాల్లో ఉన్న సమస్యలు, అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

అల్లాదుర్గంను నియోజకవర్గంగా చేసేందుకు సహకరించండి

-హోంశాఖ సహాయ మంత్రికి బ్రహ్మం వినతి

అల్లాదుర్గం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:
కేంద్ర ప్రభుత్వం త్వరలో ఏర్పాటు చేయనున్న నియోజకవర్గాల పెంపులోభాగంగా మండలకేంద్రమైన అల్లాదుర్గం కేంద్రంగా నూతన నియోజకవర్గాన్ని ఏర్పాటుచేయాలని కోరుతూ న్యూఢిల్లీలోని హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్‌కు అల్లాదుర్గం నియోజకవర్గం సాధన సంఘం అధ్యక్షులు కంచరి బ్రహ్మం వినతి పత్రం అందచేశారు. ఈసందర్భంగా కంచరి బ్రహ్మం, కమిటీసభ్యులు బసవరాజ్‌పటేల్‌లు మాట్లాడుతూ అల్లాదుర్గంమండలం చుట్టుపక్కలప్రాంతాల మండలాలకు పరిపాలనపరంగా అనువుగా ఉండటంతోపాటు సబ్‌డివిజన్ (సివిల్‌కోర్టు, పంచాయతీ రాజ్, ఐసిడిఎస్, సిఐ, నీటిపారుదల తదితర) కార్యాలయాలు అల్లాదుర్గంలో కొనసాగుతున్నాయన్నారు. అల్లాదుర్గం నియోజకవర్గం కేంద్రంగా టేక్మాల్, రేగోడ్, పెద్దశంకరంపేట మండలాలను కలుపుకుని అల్లాదుర్గంను నియోజకవర్గంగా ఏర్పాటుచేసేలా కృషిచేయాలని కేంద్రమంత్రి బండి సంజయ్‌ని బ్రహ్మం కోరారు.

సింగూర్ నీటి విడుదల జాప్యంపై మంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

కొల్చారం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:
సింగూర్‌ప్రాజెక్ట్ నుంచి నీటివిడుదలలో జరుగుతున్న జాప్యంపై నర్సాపూర్ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామిని కలిసి వివరణ కోరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ నెల 23వ తేదీన నీటివిడుదలకు ఆర్డర్ జారీ చేసినప్పటికీ ఇప్పటివరకు నీరు ఎందుకు విడుదలకాలేదని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. దీనిపై మంత్రి సంబంధిత అధికారులతో మాట్లాడి పూర్తివివరాలు తెలియజేసినట్లు చెప్పారు. సింగూర్ ప్రాజెక్ట్ నుంచి నీటివిడుదల విషయంలో ఇరిగేషన్‌శాఖ ఆర్డర్ జారీచేసిన తరువాత హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ బోర్డు ఆమోదం తెలిపితేనే నీటివిడుదల జరిగే ఆనవాయితీ ఉందని అధికారులు మంత్రికి వివరించినట్లు తెలిపారు. ప్రస్తుతం రిజర్వాయర్‌లో నీటినిల్వలు పరిమితంగా ఉండటంతో మిషన్‌భగీరథ హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ అధికారులు నీటివిడుదలకు అనుమతి ఇవ్వలేమని ఆ ఆర్డర్‌ను తాత్కాలికంగా నిలిపివేసినట్లు వెల్లడించినట్లు చెప్పారు. అదేవిధంగా సింగూర్‌ప్రాజెక్ట్ పరిధిలోని ఘన్పూర్ ఆయకట్టు కింద రైతులు వరినాట్లు వేయవద్దని గత డిసెంబర్‌లోనే ఇరిగేషన్ అధికారులు సూచించినట్లు తెలిపారు. ఆసూచనలను పరిగణనలోకి తీసుకుని చిన్నఘన్పూర్ ఆయకట్టుపరిధిలోని ఫతేనగర్‌కెనాల్, మహబూబ్‌నగర్‌కెనాల్‌కింద ఉన్న రైతులు పంటలువేయకుండా తమపొలాలను ఖాళీగా ఉంచినట్లుచెప్పారు. అయితే ఇప్పుడు నీటివిడుదల జరగకపోయినా, కాంగ్రెస్‌పార్టీ అడ్డుకుంటోందని కొందరునాయకులు అవాస్తవాలను ప్రచారంచేస్తున్నారని వారు ఆక్షేపించారు. ఈవిషయాలను ప్రజలకు స్పష్టంగా తెలియజేయడానికి ఈ ప్రకటనచేస్తున్నట్లు కాంగ్రెస్‌నాయకులు తెలిపారు.



జిల్లా మంత్రి వివేక్ వెంకటస్వామికి వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

ఉల్లాసంగా అథినీస్ 2కె 26 వేడుకలు

-ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు

అథినీస్ 2కె 26 వేడుకల్లో పాటలు పాడుతున్న సింగర్ రామ్ మిరియాల

నర్సాపూర్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:
నర్సాపూర్ సమీపంలోని బివిరాజు ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఉల్లాసవంతంగా అథినీస్ 2కె-26 కార్యక్రమాన్ని సాయంత్రం ఎంతోఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబే కళాశాల డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీప్రసాద్ పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం చదువులతో కుస్తీపడకుండా విద్యార్థులు సంతోషం కోసం ఈ కళాశాలలో ప్రతి సంవత్సరం ఇలాంటి వినోదకార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమాల్లో ప్రముఖ ప్లేబ్యాక్ గాయకులు రామ్ మిరియాల, ప్లేబ్యాక్ గాయకురాలు రీనా లిసాలు పాల్గొనగా గాయకులు క్లాసికల్, వెస్ట్రన్ పాటలతో విద్యార్థులను అలరించారు. అంతేగాక డిజె డాన్స్ ప్రోగ్రామ్స్‌లో విద్యార్థులు పాల్గొని సంతోషంగా నృత్యాలు చేశారు. ఈ వేడుకల్లో వెస్ట్రన్ డాన్స్ గైడ్‌గా శ్రీశ్రీ వ్యవహరించగా, సంగీత దర్శకుడు, రికార్డ్ ప్రొడ్యూసర్, గాయకుడు వివేక్‌సాగర్, గాయని కుమారి కృతి, ప్లేబ్యాక్ సింగర్స్ కళ్యాణ్, వసంత్, సంగీత దర్శకుడు, గాయకుడు శాండిల్య పిసాపతి పాల్గొన్నారు. అదనంగా, నృత్య జడ్జ్‌గా డాక్టర్ శ్రావ్యమానస హాజరయ్యారు. సాంస్కృతిక వేడుకల కోసం వివిధ సింగర్లు, సినీ డైరెక్టర్స్, మ్యూజిక్ డైరెక్టర్లు పాల్గొని విద్యార్థుల నృత్యాలకు నాయనిర్ణేతలుగా వ్యవహరించారు. విద్యార్థుల ఉల్లాసంకోసం వివిధకార్యక్రమాలునిర్వహించి విద్యార్థులను ఉత్తేజపరిచారు. కార్యక్రమం కన్వీనర్‌గా డా.బి.బంగారురాజు, డీన్‌ఆఫ్‌ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్‌సెల్‌చే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని కళాశాలమేనేజర్ బి.బాపిరాజు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ టిఎల్ఎన్.సురేష్‌ల పర్యవేక్షణలో విజయవంతంగాముగిసింది. కార్యక్రమంలో అన్ని విభాగాధిపతులు, డీన్లు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

వినతి పత్రాలను స్వీకరిస్తున్న పులిమామిడి మమత

సదాశివపేట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:
సదాశివపేట పట్టణంలోని 12వ వార్డులో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక వార్డుసభను 12వవార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసభలో వార్డుప్రజల సమస్యలు, అభివృద్ధి అవస రాలు, మౌలికవసతుల మెరుగుదలపై విస్తృతంగా చర్చించారు. ఈసంద ర్భంగా కౌన్సిలర్ పులిమామిడి మమత మాట్లాడుతూ, ప్రజల అవసరాలను నేరుగా తెలుసుకొని వాటికి తక్షణ పరిష్కారం చూపడమే ఈ వార్డు సభల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ శివ, శ్రీకాంత్, డ్వాక్రా గ్రూప్ మహిళలు మాలె అనిత, నల్ల పద్మ, రుమాండ్ల శారద, 12వ వార్డు ప్రజలు పద్మ మాణిక్యం, పరమదాసు, నర్సింలు, జబ్బార్, చోటు, ఫయాజ్, ఫహీం, మోహిజ్, అనిల్, గుణాకర్, సోమశంకర్‌లు పాల్గొన్నారు.

కాటా శ్రీనివాస్‌గౌడ్ గృహ నిర్బంధం

-కార్యకర్తల ఆందోళన

శివాలయానికి వెళ్లకుండా కాటా శ్రీనివాస్‌గౌడ్‌ను అడ్డుకుంటున్న పోలీసులు

రామచంద్రాపురం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:
పటాన్‌చెరు నియోజకవర్గంలో రాజకీయ ఉద్రిక్తత తారాస్థాయికి చేరుకుంది. పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి కాటా శ్రీనివాస్‌గౌడ్‌ను పోలీసులు శివాలయానికి వెళ్లకుండా అడ్డుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. కాటా శ్రీనివాస్‌గౌడ్ నివాసంవద్ద పోలీసులు తెల్లవారుజామునుంచే బందోబస్తు ఏర్పాటుచేసి శ్రీనివాస్‌గౌడ్‌ను గృహనిర్బంధంచేశారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డిపై సంచలన ఆరోపణలు చేసిన విషయం పాఠకులకు విదితమే. భూవ్యవహారాలు, మార్కెట్ లైసెన్సుల జారీలో కోట్ల రూపాయల స్కాం జరిగిందని ఆరోపిస్తూ నువ్వా నేనా అంటూ శివాలయంలో తేల్చుకుందాం రా అని సవాల్ విసిరారు. గురువారం ఉదయం శ్రీనివాస్‌గౌడ్ శివాలయానికి వెళ్లేందుకు సిద్ధమవ్వగా పోలీసులు ముందస్తుగా అరెస్టుచేసి గృహనిర్బంధం చేశారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు, పోలీసుల మధ్య తోపులాటలు చోటుచేసుకున్నాయి. కాటా శ్రీనివాస్‌గౌడ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని నార్సింగ్ పోలీసు ఠాణాకు తరలించారు. చర్చకువెళ్లకుండా అడ్డుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమని కాటా శ్రీనివాస్‌గౌడ్ ఆగ్రహం వ్యక్తంచేశారు.

నర్సాపూర్‌లో ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

-శోభాయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే సునీతారెడ్డి

నర్సాపూర్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:
హనుమాన్ జయంతిని పురస్కరించుకొని గురువారం హిందూవాహిని, అన్ని రాజకీయపార్టీల నాయకుల ఆధ్వర్యంలో హనుమాన్ శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ హనుమాన్ శోభాయాత్రను నర్సాపూర్ పట్టణంలోని రాయరావుచెరువు వద్దనున్న హనుమాన్ దేవాలయంలో శ్రీఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఎమ్మెల్యే సునీతారెడ్డితోపాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, కాంగ్రెస్‌పార్టీ నర్సాపూర్ నియోజకవర్గఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, బిజెపిజిల్లాఅధ్యక్షులు వాల్‌దాస్ రాధామల్లేష్‌గౌడ్, నర్సాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ మాచునూరి లక్ష్మీరాజుయాదవ్, వైస్‌ఛైర్మెన్ బుచ్చేష్‌యాదవ్‌తోపాటు పలు రాజకీయనాయకుల ఆధ్వర్యంలో తూప్రాన్ డిఎస్పి నరేందర్‌గౌడ్ సమక్షంలో హనుమాన్ శోభాయాత్రను ప్రారంభించారు. ఇక్కడినుండి నర్సాపూర్ బస్టాండ్‌రోడ్డుమీదుగా పురవీధులగుండా శోభాయాత్ర పెద్దచింతకుంట శివారులో ఉన్న శ్రీజలహనుమాన్ ఆలయం వరకు సాగింది. ఈ శోభయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సిఐ జాన్‌రెడ్డి, ఎస్ఐ రంజిత్‌కుమార్‌ల ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీతారెడ్డి, ఆంజనేయులుగౌడ్, రాజిరెడ్డి, వాల్‌దాస్ రాధామల్లేష్‌గౌడ్, లక్ష్మీరాజుయాదవ్, ముచ్చేష్‌యాదవ్, కౌన్సిలర్స్, పాపగారి రమేష్‌గౌడ్, రఘువీరారెడ్డి, ఓంకార్‌యాదవ్, బిజెపి జిల్లా కోశాధికారి ఆంజనేయులుగౌడ్, నీలి నాగేష్, చంద్రయ్య, బోర్‌వెల్ రాంరెడ్డి సంఘసాని రాజు, దేవేందర్‌యాదవ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం

-జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు

నర్సాపూర్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు కచ్చితంగా అమలుచేస్తున్నామని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు అన్నారు. గురువారం ప్రజాపాలన-ప్రగతిప్రణాళికలో భాగంగా నర్సాపూర్ మండలంలోని పెద్దచింతకుంట గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన గ్రామసభ కార్యక్రమం గ్రామసర్పంచి గుండె శివకుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ గ్రామసభకు స్పెషల్ ఆఫీసర్ జిల్లా గ్రామీణ అభివృద్ధిశాఖ అధికారి శ్రీనివాస్‌రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ ఈ 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గురువారం జిల్లావ్యాప్తంగా గ్రామసభలు ఏర్పాటుచేసి ప్రభుత్వం అందించే సంక్షేమపథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించడం జరిగిందన్నారు. అంతేగాక ప్రభుత్వం మరో కొత్తగా ఐదు పథకాలను ప్రారంభించబోతుందని తెలిపారు. గ్రామానికి కావలసిన బ్రిడ్జి, రోడ్డు విస్తరణ కోసం నిధులు కావాలని తీర్మానం చేశారు. అనంతరం గ్రామసర్పంచి గుండె శివకుమార్ మాట్లాడుతూ గ్రామంలోని అర్హులందరికీ పూర్తిస్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇందిరాజ్యోతి, హెల్త్ సూపర్‌వైజర్ పుష్పలీల, ఉపసర్పంచి అంజయ్య, వార్డుసభ్యులు, శక్రూ కిష్టమ్మ, బిక్షపతిగౌడ్, సెక్రటరీ షాహిన్‌సుల్తానా, గ్రామస్థులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి అభివృద్ధి పనులు చేపడతాం

-ఏస్గి గ్రామసభలో సర్పంచి లక్ష్మణ్

నాగల్‌గిద్ద, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:
గ్రామాభివృద్ధికి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు దశల వారిగా నిర్వహిస్తామని మండల పరిధిలోని ఏస్గి గ్రామసర్పంచి లక్ష్మణ్ అన్నారు. గురువారం గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో సర్పంచి లక్ష్మణ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రత్యేక గ్రామ సభలో సర్పంచి మాట్లాడుతూ గ్రామంలో విద్యుత్ దీపాలు, మురుగుకాల్వలు, సిసి రోడ్లు, తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు ప్రణాళికలు రూపొందించుకుంటున్నామన్నారు. గ్రామాభివృద్ధికి గ్రామస్థులు తమవంతు సహకారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీసర్పంచి రాజుకుమార్, రమేష్, దొండిబరాపు మోహన్‌ఈశ్వర్, ప్రత్యేక అధికారి విఠల్, పంచాయతీ కార్యదర్శి అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలవారీగా డేటా నమోదు చేయాలి

-తహసీల్దార్ అశోక్

తహసీల్దార్ అశోక్ ఆధ్వర్యంలో సమీక్షాసమావేశం దృశ్యం

కొండాపూర్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:
కొండాపూర్ మండలపరిధిలోని గ్రామాలవారీగా గృహాలవివరాలను సక్రమంగా నమోదుచేయాలని తహసీల్దార్ బి.అశోక్ అధికారులకు సూచించారు. గురువారం తహసీల్దార్ ఆధ్వర్యంలో మండల కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంఈఓ, మండల పరిషత్ సర్కిల్ అధికారి, ఫీల్డ్ ట్రైనర్లు పాల్గొన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో ఉన్న ఇళ్ల వివరాలను గ్రామాలవారీగా కచ్చితంగా నమోదు చేయాలని తహసీల్దార్ ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా డేటాసేకరణచేయాలని అధికారులకు సూచించారు. గ్రామస్థాయిలో ఫీల్డ్ ట్రైనర్లు నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తూ, అవసరమైన సమాచారాన్ని సమయానికి అందించాలని ఆయన పేర్కొన్నారు. ప్రతి గ్రామంలోని గృహాల వివరాలను పూర్తిస్థాయిలో సేకరించి ప్రభుత్వానికి నివేదిక అందించేందుకు చర్యలుతీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎంఈఓ, మండల పరిషత్ సర్కిల్ అధికారి తమ పరిధిలోని గ్రామాల పరిస్థితులను వివరించి, డేటా సేకరణ ప్రక్రియలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు ఇచ్చారు.

పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

-సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.రాజయ్య

పటాన్‌చెరు, మార్చి 8, ప్రభాతవార్త:
పెంచిన గ్యాస్‌ధరలను వెంటనేతగ్గించాలని సిపిఎంపార్టీ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు కె.రాజయ్య కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం పటాన్‌చెరు పట్టణంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.రాజయ్య మాట్లాడుతూ ప్రస్తుతం 905 రూపాయలు ఉన్న గ్యాస్ కేంద్ర ప్రభుత్వం 60 రూపాయలు పెంచడం మూలంగా 965 రూపాయలకు చేరిందని చెప్పారు. ఇరాన్ యుద్ధం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. లేనిపక్షంలో ఆందోళనను మరింత తీవ్రతరం చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ ఏరియాకమిటీ కార్యదర్శి బి.నాగేశ్వరరావు, ఏరియాకమిటీ సభ్యులు ఎండి వాజీద్ అలీ, పి.పాండురంగారెడ్డి, బి.పెంటయ్య, జార్జ్, రామకృష్ణ, నారాయణ ఇతరులు పాల్గొన్నారు.

ఖేడ్‌లో ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

-అత్యధికంగా హాజరైన భక్తులు

శోభాయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

నారాయణఖేడ్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:
నారాయణఖేడ్ పట్టణంలో బుధవారం విశ్వహిందూపరిషత్, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో స్థానిక మంగళ్‌పెట్ దుర్గాభవానిమందిర్ నుండి నారాయణఖేడ్ పట్టణం వరకు ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేకవాహనంలో శ్రీరాములవారి విగ్రహం, ఆంజనేయస్వామి, మహాశివుడు, కాళికామాత విగ్రహాలు ఏర్పాటు చేయడం పలువురిని విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో భజరంగ్‌దళ్, విశ్వహిందూనాయకులు రజనికాంత్, సాయిరామ్, మేకల జ్ఞానేశ్వర్, జగదీశ్, ఎల్గోడ్ల అంబదాస్, కొత్త అంబదాస్, పాండు, సంతోష్, ప్రకాష్, రవి సుమారు 500మంది భక్తులు పాల్గొన్నారు.

సంగారెడ్డిలో ఘనంగా హనుమాన్ జయంతి

-ఆకట్టుకున్న బైక్ ర్యాలీ, విజయయాత్ర

సంగారెడ్డి టౌన్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:
జిల్లాకేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలను భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని పట్టణంలోని భవానీమాతమందిరంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి బైక్‌ర్యాలీని బిజెపి రాష్ట్రకార్యవర్గసభ్యులు రాజేశ్వరరావుదేశ్‌పాండే, మందుల నాగరాజ్, కసిని వాసు, దోమల విజయ కుమార్‌లు ప్రారంభించారు. బైక్‌ర్యాలీ పట్టణంలోని ప్రధానవీధులగుండా నిర్వహించారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్రకార్యవర్గసభ్యులు రాజేశ్వరరావు దేశ్‌పాండే, మందుల నాగరాజ్, కసిని వాసు, దోమల విజయకుమార్, ద్వారకా రవి, సాహితీ రాము, రమేష్, యశ్వంత్, శ్రీనివాస్‌రెడ్డి, రవిశంకర్, వెంకట్‌రెడ్డి, నరేస్‌దేశ్‌పాండే, తొంట సునీల్, ప్రవీణ్, భజరంగ్‌దళ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.